మదినిండా.. జాతీయ జెండా


దుబ్బాకలో జాతీయ జెండాతో చిన్నారి మయూఖశ్రీ

77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని అయా నియోజకవర్గాల్లో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, రాజకీయ పార్టీ ఆఫీసుల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. జాతీయ గీతాన్ని ఆలపించారు. పోలీసు అధికారులు జాతీయ జెండాను ఎగురవేయగా సిబ్బంది గౌరవ వందనం చేశారు. పాఠశాలల్లో చిత్రలేఖనం, వక్తృత్వం, వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. పలువురు వక్తలు మాట్లాడుతూ స్వాతంత్ర్య కోసం మహనీయులు చేసిన త్యాగాలను సదా స్మరించుకోవాలని అన్నారు. దాతలు చదువులో ప్రతిభ చూపిన వారికి నగదు బహుమతి అందజేశారు.


సిద్దిపేట లాల్ కమాన్‌పై జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల


దుబ్బాకలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత తదితరులు


గజ్వేల్‌లోని సీఎం మినీ క్యాంపు కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి


చేర్యాలలో జెండాకు వందనం చేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ తదితరులు


గజ్వేల్ మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న చైర్మన్ రాజమౌళి


కొండపాక ఎంపీడీఓ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎంపీపీ ర్యాగల్ల సుగుణ


హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ మానస


ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): స్వాతంత్ర్య సమరయోధుడు రామయ్యను సన్మానిస్తున్న హరిహర రెసిడెన్సీ కాలనీవాసులు


తొగుట(దుబ్బాక): తొగుట మండల పరిషత్ కార్యాలయం వద్ద జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న ఎంపీపీ లతానరేందర్ రెడ్డి


రాయపోలు ఎంపీపీ కార్యాలయం వద్ద జండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ అనిత


దౌల్తాబాద్ ఎంపీపీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగరవేస్తున్న ఎంపీపీ గంగాధరి సంధ్య


మర్కూక్ మండల కార్యాలయం వద్ద జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎంపీపీ పాండుగౌడ్


నంగునూరులో స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో చిన్నారులు


జగదేవ్‌పూర్‌లో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న నాయకులు


దుబ్బాక కోర్టు వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జడ్జి చందన


జాతీయ పతాకంతో వర్గల్ కేజీబీవీ బాలికల పిరమిడ్ విన్యాసం


కోహెడలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న తహసీల్దార్ సురేఖ


మిరుదొడ్డి(దుబ్బాక): జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న మిరుదొడ్డి పోలీసులు

క్లుప్తంగా

ఆర్‌ఓ ప్లాంట్ ప్రారంభం


ఆర్‌ఓ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

దుబ్బాకటౌన్: వైద్యసేవల్లో దుబ్బాక ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఆసుపత్రిగా నిలవడం సంతోషకరమని ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు అన్నారు. మంగళవారం ఆసుపత్రిలో ఆర్‌ఓ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన వైద్యసేవలతో ఆదర్శంగా నిలవాలన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత, ఎంపీపీ కొత్త పుష్పలత, కౌన్సిలర్ దేవుని లలిత చంద్రయ్య, ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ హేమరాజ్‌సింగ్ ఉన్నారు.

దళితులమంతా ఒక్కటే


ఇటిక్యాలలో సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న దళితులు

జగదేవ్‌పూర్(గజ్వేల్): ఇటిక్యాలకు దళితబంధును అమలు చేసినందుకు ఆ గ్రామ దళితులు మంగళవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ రమేష్, అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు రాజు, మహిళలు మాట్లాడారు. దళితులమంతా ఒక్కటేనన్నారు. దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో దళితబంధు ప్రవేశపెట్టారన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందితే తమ పార్టీలకు మనుగడ ఉండదని దళితుల మధ్య చిచ్చుపెడుతున్నారని ఆరోపించారు. దౌలాపూర్, మునిగడప గ్రామాల్లో దళితులు సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఆయా గ్రామాల్లో సర్పంచ్ చంద్రశేఖర్, యాదిలక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి, బాలలక్ష్మీ, ఏఎంసీ వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, బాలయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు

దౌల్తాబాద్(దుబ్బాక): విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని శ్రీగురుదత్త పీఠం చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు కొడకండ్ల శ్రీరామ చరణ్ శర్మగురూజీ అన్నారు. మంగళవారం స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని దొమ్మాట జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాల, గాజులపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ అందజేశారు. కార్యక్రమంలో ప్రైవేటు కంపెనీ డైరెక్టర్ సురేష్‌రావు, గురుదత్త పీఠం సభ్యుడు సాగర్, ప్రవీణ్, దొమ్మాట సర్పంచ్ కొమ్మెర పూజిత వెంకట్‌రెడ్డి, గాజులపల్లి సర్పంచ్ శ్రీనివాస్, దొమ్మాట ఉపసర్పంచ్ సింహాచలం, ఎస్‌ఎంసీ చైర్మన్ దశరథం, వార్డు సభ్యులు కనకయ్య, షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు.


స్కూల్ బ్యాగ్స్ అందజేస్తున్న కొడకండ్ల శ్రీరామ చరణ్ శర్మ గురూజీ

నగదు ప్రోత్సాహకం

మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని లద్నూర్ గ్రామ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2022–23లో పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు ఎంపీటీసీ సభ్యుడు గుజ్జుక సమ్మయ్య తన తండ్రి సిద్దయ్య జ్ఞాపకార్థం నగదు ప్రోత్సాహకం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జీడికంటి సుదర్శన్, ఉప సర్పంచ్ బెడద కుమారస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల నాయకుడు పుట్ట వెంకట రమణరెడ్డి, రాపాక బుచ్చిరెడ్డి, హెచ్‌ఎం ఆరే లక్ష్మీనరసయ్య, ఎస్‌ఎంసీ చైర్మన్ పాకాల జయ, అన్నోజు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

చేర్యాల(సిద్దిపేట) మండల పరిధిలోని వెచరేణి ప్రభుత్వ పాఠశాలలో చదివిన పదో తరగతిలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు మై విలేజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగదు బహుమానం అందజేశారు. మంగళవారం రూ.10 వేల నగదు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల ప్రభాకర్, సభ్యులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ మండలం మీర్జాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివి 10వ తరగతిలో 10 జీపీఏ సాధించిన విద్యార్థికి నగదు పురస్కారంతో సత్కరించారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని విద్యార్థి విజయ్‌కు డాక్టర్ ఎల్.శ్రీనివాస్ రూ.10 వేలు అందజేశారు. టీచర్ మల్కిరెడ్డి మోహన్‌రెడ్డి రూ.4 వేల విలువైన గణిత సామగ్రిని అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ వంగ విజయలక్ష్మీ, లత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు సరికాదు

మిరుదొడ్డి(దుబ్బాక): బీజేపీ నాయకులపై ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని పార్టీ మండల అధ్యక్షుడు ఎల్ముల దేవరాజు అన్నారు. మంగళవారం మిరుదొడ్డిలో ఆయన మాట్లాడుతూ అక్బర్‌పేట–భూంపల్లి మండల పరిధిలోని రుద్రారంలో జరుగుతున్న అభివృద్ధి పనులను బీఆర్‌ఎస్ నాయకులు అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు అభివృద్ధి నిరోధకులుగా మారారని విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు భిక్షపతి, రమేష్ గౌడ్, యాదగిరి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహులు, స్వామి, కరుణాకర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీజేపీ మండల అధ్యక్షుడు దేవరాజు

దళితబంధుతో వెలుగులు

రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

వర్గల్(గజ్వేల్): దళితులను ఆర్థికంగా బలోపేతం చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు సీఎం కేసీఆర్ దళిత బంధు పథకం తెచ్చారని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం వర్గల్ మండలం శేరిపల్లిలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విగ్రహావిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ కొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులు తమ రాజకీయ లబ్ధికోసం దళిత బంధు పథకంపై అపోహలు సృష్టించి దళితుల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వారు దళితద్రోహుల ఉచ్చులో పడబోరన్నారు. దళితులంతా సీఎం కేసీఆర్ వెంటే ఉన్నారన్నారు. దళిత బంధు నిరంతర ప్రక్రియ అని, దశలవారీగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని స్పష్టం చేశారు. ఎన్ని ఆటంకాలు సృష్టించినా, అసత్య ప్రచారాలు చేసినా ఆగదన్నారు. అంబేడ్కర్ ఆశయ సాధన కోసం సీఎం కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బాలూ యాదవ్, ఎంపీపీ లతారమేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వెంకటరెడ్డి, సర్పంచ్ నారాయణ, అంబేడ్కర్ సంఘ అధ్యక్షుడు నాగరాజు, మాజీ జెడ్పీటీసీ పోచయ్య, దళిత సంఘాల నాయకులు మైసరాములు, తుమ్మ శ్రీనివాస్ పాల్గొన్నారు.


శేరిపల్లిలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణలో ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి తదితరులు

తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శం

గజ్వేల్‌రూరల్: అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో గల ఎర్రవల్లిలో మంగళవారం గ్రామసర్పంచ్ బాలమణితో కలిసి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను కేసీఆర్ ప్రవేశపెట్టి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన వారిని సన్మానించారు. కార్యక్రమంలో గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, ఎర్రవల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ దానాల్లో విద్యాదానం గొప్పది



కొండపాక(గజ్వేల్): దానాల్లో విద్యాదానం గొప్పదని ఎంపీటీసీ యాదగిరి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఖమ్మంపల్లి హైస్కూల్లో నానమ్మ జ్ఞాపకార్థం మనవడు భాస్కర్‌రెడ్డి ఏర్పాటు చేసి మంద భూమవ్వ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం, హిందీ భాషల గైడ్స్‌ను మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ యాదవ్వ, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

◆ పాఠశాలకు బహూకరణ



తొగుట(దుబ్బాక): ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం సంతోషంగా ఉందని వరదరాజుపల్లి సర్పంచ్ చిత్రి రాజవ్వ అన్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు గ్రామ ప్రభుత్వ ఉద్యోగులు రూ. 20 వేల విలువగల వాటర్ ప్యూరీఫయర్‌ను మంగళవారం బహూకరించారు. కార్యక్రమంలో ఉద్యోగులు రేణుక, లక్ష్మణ్, దయానందరెడ్డి, స్వామి, బాలకిషన్, లావణ్య, నవీన్‌రెడ్డి, బిక్షపతి, సంధ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

◆ చౌటపల్లిలో గొర్రెల పంపిణీ



అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని చౌటపల్లి గ్రామంలో మంగళవారం రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ యాదవ సంఘం సభ్యులకు పశువైద్యాధికారి అజయ్, సర్పంచ్ గద్దల రమేష్ లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొత్తకుండ పోశెట్టి, సంఘ అధ్యక్షుడు గెంటే ఐలయ్య, సభ్యులు ముడికె రాజయ్య, ఆవుల వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

◆ బీమా చెక్కు అందజేత

మద్దూరు(హుస్నాబాద్): బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలకు పార్టీ సామూహిక బీమా చేయించిదని ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కార్యకర్త కుటుంబానికి ప్రమాద బీమా చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలోని మరుమాముల గ్రామ శివారు బంజేరుపల్లికి చెందిన గొడుగు రాములు బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్త ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందడన్నారు. ప్రమాద బీమా కింద మంజూరైన రూ.2 లక్షల చెక్కును రాములు కుటుంబానికి అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ నాగిళ్ళ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

◆ వార్డు అభివృద్దే లక్ష్యం



దుబ్బాక: వార్డు అభివృద్దే లక్ష్యంగా కృషి చేస్తామని 8వ వార్డు కౌన్సిలర్ దుబ్బాక బాలకృష్ణ గౌడ్ అన్నారు. దుబ్బాక మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు నీటి సమస్యను కౌన్సిలర్ బాలకృష్ణ తెలిపారు. ఆయన ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో మంగళవారం వార్డులో బోరు వేయించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కనకయ్య, స్వామి, కోఆప్షన్ మెంబర్ పెంటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

◆ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి



జగదేవ్‌పూర్(గజ్వేల్): ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తామని టెక్ విష్ కంపెనీ డైరెక్టర్ వీరారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన జగదేవ్‌పూర్‌లోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు ల్యాప్‌టాప్, పాఠశాలలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా కంపెనీ తరపున సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధి సనీత్ రెడ్డి, సిబ్బంది పజిత్‌నాయర్, రేఖాకోమత్, సాయి చందర్, హరీష్, హెచ్‌ఎం విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

◆ సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

మిరుదొడ్డి(దుబ్బాక): మండల పరిధిలోని అల్వాలకు చెందిన అహ్మద్‌కు ప్రభుత్వం సీఎంఆర్‌ఎఫ్ మంజూరు చేసింది. ఈ చెక్కును వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ నమిలే భాస్కరాచారి మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో కోఆప్షన్ మెంబర్ ఎండి అహ్మద్, సర్పంచ్ ఎనగంటి కిష్టయ్య, ఉప సర్పంచ్ దిలీప్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రసాద్, ఉపేందర్, సాయిలు, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

◆ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన

సిద్దిపేటకమాన్: సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలోని 1, 39వ వార్డుల్లో సీసీ, బీటీ రోడ్ల నిర్మాణాలకు మంత్రి హరీశ్‌రావు మంగళవారం శంకుస్థాపన చేశారు. 1వ వార్డులో రూ.45 లక్షలు, 39వ వార్డులో రూ.45 లక్షల వ్యయంతో రోడ్లు నిర్మించనున్నారు. 39వ వార్డులో పేపర్ గ్లాసులు వద్దు.. స్టీల్ గ్లాసులు ముద్దు పేరిట ప్రతీ దుకాణానికి మంత్రి చేతుల మీదుగా స్టీల్ గ్లాస్‌లు పంపిణీ చేశారు. ప్లాస్టిక్ వినియోగంతో కేన్సర్ బారిన పడే ప్రమాదం ఉందన్నారు. స్టీల్ గ్లాస్‌లు వినియోగించడంతో ఆరోగ్యంగా ఉండటంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించిన వారమవుతామన్నారు. వార్డు కౌన్సిలర్ దీప్తినాగరాజును మంత్రి అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కడవేర్గు మంజులరాజనర్సు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

◆ పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

సిద్దిపేటజోన్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు చైర్మన్ మంజుల దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్, కౌన్సిలర్లు మోహిజ్, బాల్ లక్ష్మీ, సురేష్, ఎల్లం, మల్లికార్జున్, లక్ష్మణ్, నాగరాజు, రవి, విఠోభ, శ్రీనివాస్ యాదవ్, దీప్తి పాల్గొన్నారు.



సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
యం. నాగరాజు-9010957373
రమేష్ - 9951952990